నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

బుధవారం 22 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 22, 2023 | SURYAPET | పేజీలు PAGES : 12


'2001 నుంచి తెలంగాణ ఉద్యమంలో నా వెంట నడిచిన మంచి కమిట్‌మెంట్ ఉన్న నాయకుడు జగదీశ్ రెడ్డి. ఆయన్ని జారవిడుచుకోవద్దు. రెండు సార్లు మంత్రిగా ఉంటూ భారీ పనులు చేసిన జగదీశ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి. ఆయన అడుగుతున్నవే కాదు, అంతకంటే ఎక్కువే ఇస్తా. ఆయనకు మళ్లీ ఉన్నత స్థానం కల్పిస్తా'అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. సూర్యాపేట, తుంగతుర్తికి నీళ్లు రాకుండా చేసిన కాంగ్రెస్‌ను బండకేసి కొట్టాలని పిలుపునిచ్చారు. సూర్యాపేటలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సూర్యాపేటనే కాదు, ఈ సారి కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12కి 12 స్థానాలు బీఆర్ఎస్ గెలువబోతున్నదని తెలిపారు. తొమ్మిదిన్నరేండ్లలో జగదీశ్‌రెడ్డి చేసిన మంచి పనుల్లో ఒక్కటైనా గతంలో ఒక్క కాంగ్రెస్ మంత్రి అయినా చేసిండా అనేది ఆలోచించాలన్నారు. బలుపు మాటలు మాట్లాడుతున్న ఆ పార్టీ నాయకులను ఓటుతో దిమ్మె తిరిగేలా దెబ్బ కొట్టాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ సభతో సూర్యాపేట జన జాతరను తలపించింది. సీఎం కేసీఆర్ ప్రసంగిస్తున్నంత సేపూ భారీ స్పందన లభించింది.

*– సూర్యాపేట, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ)*

# జగదీశ్‌ను గెలిపించండి

## ఉన్నత స్థానం ఖాయం

**మంచి కమిట్‌మెంట్ ఉన్న నాయకుడిని జారవిడుచుకోవద్దు**




సూర్యాపేట ప్రజా ఆశీర్వాద సభలో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్



సూర్యాపేట ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున హాజరైన జనం



- డ్రైపోర్ట్, ఇండస్ట్రియల్ పార్కులేంది.. ఏదైనా ఇస్తా
- భారీ పనులు చేసిన జగదీశ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలె
- సూర్యాపేట, తుంగతుర్తికి నీళ్లు రాకుండా చేసిన కాంగ్రెస్‌ను బండకేసి కొట్టాలె
- బీఆర్ఎస్ పాలనలోనే మూసీ మురికి నీటి నుంచి విముక్తి
- ఉమ్మడి జిల్లాలో 12కి 12 అసెంబ్లీ స్థానాలు బీఆర్ఎస్‌వే
- సూర్యాపేట ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్
- జన జాతరను తలపించిన భానుపురి

12లో..

## పల్లెల్లో గులాబీ రెపరెపలు

జిల్లావ్యాప్తంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి జనం బ్రహ్మరథం పడుతున్నారు. ఊరుఊరంతా ఒక్కటై ఘన స్వాగతం పలుకుతున్నారు. మహిళలు మంగళ హారతులు పట్టి ఆశీర్వదిస్తున్నారు. చిన్నాపెద్ద గులాబీ జెండాలు చేతబట్టి కలిసి నడుస్తున్నారు. ఎక్కడికక్కడ ప్రచార ర్యాలీలు విజయోత్సవ జులూస్‌ను తలపిస్తున్నాయి.

4లో..



పాలకవీడు మండలం శూన్యపహాడ్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి సైదిరెడ్డి ప్రచారానికి హాజరైన జనం

## కాంగ్రెస్‌తో యమ డేంజర్

- ఆ పార్టీ నేతలతో పెద్ద ప్రమాదం పొంచి ఉంది
- డబ్బు మదం, అహంకారంతో మాట్లాడుతున్నరు
- దరిద్రపు కాంగ్రెస్‌ను గంగలో కలుపాలి
- 12 అసెంబ్లీ స్థానాల్లో గులాబీ జెండా ఎగురాలి
- ఉమ్మడి జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు
- ఉమ్మడి జిల్లాలో ముగిసిన సీఎం పర్యటనలు.. అన్ని సభలు సూపర్ సక్సెస్
- నేడు మంత్రి కేటీఆర్ రోడ్‌షోలు

10లో..



కాంగ్రెస్ పార్టీ యమ డేంజర్ అని ఆ పార్టీ నేతలతో ప్రజలకు పెద్ద ప్రమాదం పొంచి ఉన్నదని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలను అప్రమత్తం చేశారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టి... 58 ఏండ్లు మనల్ని ఏడిపించిందే కాంగ్రెస్ పార్టీ అని మరోమారు గుర్తుచేశారు. మూసీ మురికి నీళ్లకు, ఫ్లోరైడ్ పాపానికి కారణమైన ఆ పార్టీని గంగలో కలుపాలని పిలుపునిచ్చారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో12కు 12 అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి, అభివృద్ధికి అండగా నిలువాలని కోరారు. సూర్యాపేట ప్రజా ఆశీర్వాద సభతో ఉమ్మడి జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కేసీఆర్ పర్యటన ముగిసినట్లైంది. సభలన్నీ జనసంద్రంగా మారి సూపర్ సక్సెస్ అయ్యాయి. బీఆర్ఎస్ శ్రేణులతోపాటు సామాన్య ప్రజలను సైతం సీఎం కేసీఆర్ ప్రసంగాలు ఆలోచనల్లో పడేస్తున్నాయి. మరోసారి బీఆర్ఎస్ గెలుపును ఖరారు చేసే దిశగానే సభలు సాగడంతో గులాబీ శ్రేణుల్లో సమరోత్సాహం కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ)*